# తీరని కోరిక

కె. భానుమతి

వర్తమానం నిరాశాజనకం. భవితవ్యం అంధకార బంధురం. వాస్తవ పరిస్థితులు అలాంటివి. అయినా ఆత్మ విశ్వాసం, సాహసం, మించిన పట్టుదల ఉంటే కలలు కనవచ్చు. సాఫల్యానికి కృషి చేయనూవచ్చు. కాని, హృదయం మాత్రం ఉండకూడదు.

**ఎత్తైన** కొండలు, లోతైన లోయలు, జలజలపారే నీటి ఊటలు, పచ్చటి వరిపొలాలు, రంగు రంగుల పూదోటలు, కొబ్బరి, మామిడి తోటలు, కటికచీకటిని పొడుగాటి కొండగుహలు, పెద్ద పెద్ద నదులు వీటన్నిటినీ కూడా లెక్క చెయ్యకుండా రైలు తన గమ్యస్థానాన్ని చేరుకోవడానికి మహా తాపత్రయపడి పోతున్నది

సంధ్యా సమయం అయింది. ఇందాకటి నుంచి ఆబండరాళ్ళనూ, పిచ్చి మొక్కలనూ చూచి మురిసిపోతున్నావుగాని, నాలోనున్న సౌందర్యం వాటిల్లో ఏఒక్కదానికేనా ఉన్నదేమో చెప్పు, చూదాం? — అని నిందిస్తున్నట్లుగా పున్నమి చంద్రుడుకూడా ఉదయించాడు.

ఒక్క కేకపెట్టి జోరు హెచ్చించింది రైలు. ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ యీ ప్రపంచాన్నే మరిచిపోయిన నేను త్రుళ్ళిపడి ఈలోకంలో పడ్డాను. ప్రక్కసీటులో పాలుత్రాగకుండా మారాం చేస్తున్న చంటిపిల్లాడి తల్లికి కాస్త ఊపిరి సలపడానికి అవకాశం చిక్కింది. చందమామను చూస్తూ ఒక్క గుక్కలో పాలుత్రాగేసి తల్లి ఒడిలో వాలిపోయాడా పసివాడు. అంతవరకూ ఏదో మేగజైన్ చదువుకుంటూ కూర్చున్న మావారి చెయ్యి నానడుంచుట్టూ వెచ్చగా తగిలింది. ఒక్క గంటలో అక్కడ వాతావరణం ఎలా మారిపోయిందీ! ఆ శశాంకుని చల్లదనంలోని వెచ్చదనానికి ఎంత విలువ!

ఇలా మైమరిచి ఉండగానే రాత్రి పదిన్నర అయింది. ఏదో స్టేషను వచ్చినట్లుగా ఉంది. ఒక్క కుదుపుతో రైలు ఆగింది. మావారు దిగి మరచెంబు నిండా నీళ్ళుపట్టి, వచ్చి, పైబెర్తు మీదికి వెళ్ళి నిద్రపోయారు. ఒక్కొక్కరుగా ఆ కంపార్టుమెంటులోని వారందరూ నిద్రాదేవి ఒడిలో వాలిపోయారు. కానీ, నాకుమాత్రం, ఆ చల్లని చంద్రుని చూస్తూ ఉంటే, నిద్ర పట్టక, ఏవేవో గతస్మృతులు గుర్తు రాసాగాయి.

• • •

అప్పటి నావయస్సు సుమారు ఆరు సంవత్సరములుఉండవచ్చు. మా ఇంటికి ఎదురుగా ఒక



## ఉబ్బసమునకు
## అద్భుతమైన మూలిక

రాజస్థాన్‌లో సుప్రసిద్ధ రాజకీయ, సాంఘిక నాయకుడు లేటు శ్రీ శంభునాథ్ మనుమడు శ్రీ కేశవ్ మోహన్‌లాల్‌చే బీదలకు ఉబ్బసం మూలిక పంచిపెట్టబడుతున్నది. ఈ మూలిక శ్రీ శంభునాథ్‌కు ఒక సన్యాసిచే ప్రసాదింపబడింది. ఆయన 40 సం. పైగా దానిని ఉచితంగా పంచిపెడుతున్నాడు. ఆయన స్వార్థరహిత సేవానిరతికి గవర్నమెంటువారు ఆయనకు పింఛను యిచ్చారు. ఆయన ఈపని తన మనమడికి వప్పజెప్పి తాను సన్యాసం పుచ్చుకున్నాడు. ఇప్పుడు ఆయన మనమడు యీ కార్యాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే ఈ కృషిలో ధనవంతులు సంపన్నులు సహాయపడవలసిందని ఆయన అభ్యర్థిస్తున్నాడు. దీర్ఘకాలం నుండి ఉబ్బసంచే బాధపడుతున్న వారితోసహా అనేకమంది వ్యాధిపీడితులు ఈ మూలిక నాలుగు మోతాదులను మాత్రమే తీసుకొని వ్యాధిని పోగొట్టుకున్నారు. వ్యాధి పీడితులు మూలికకోసం ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయండి.

**SRI KESHAV MOHAN LAL,**
**5, Haralaldas Lane, Jorabagan Park, West,**
**Calcutta-6.**

ఉబ్బస వ్యాధిపీడితుల ప్రయోజనంకొరకు ఒక డాక్టరు, మెడికల్ ప్రాక్టీషనరు సహా వ్యాధిగ్రస్తులనుండి విరాళముల మూలంగా ప్రకటింపబడింది.

ప్రసిద్ధిచెందిన!
షాహిదక్కన్
సిగరెట్లనే
మీరు ఎల్లప్పుడు వాడండి
10 సిగరెట్లుగల
ప్యాకెట్టు
16 న.పై. మాత్రమే




ఇప్పుడు జంట నగరాలలో కూడా లభించుచున్నవి

VST-K 163


# తీరని కోరిక

డాబా ఇల్లు ఉండేది. నాలుగిళ్ళ వాకిలిగా ఉన్న ఆ యింటిని నాలుగు భాగాలుగా విభజించారు. అందులోకి రకరకాలవాళ్ళు అద్దెలకు దిగేవారు. వాళ్లెవరితోటీ నాకంతగా పరిచయం లేదుగానీ, ఒక వాటాలోఉన్న ఒక జంట (వాళ్ళపేర్లు ఇప్పటికి కూడా నాకు తెలియవు) మాత్రం నన్ను బాగా చేరదీశారు. వారిద్దరూ నాకు అత్తయ్య, మామయ్య. వాళ్ళకు పిల్లలులేరు.

ఒకనాడు అత్తయ్య అమ్మతో చెపుతున్నది— ఆ యింటిగలాయన పొరుగూరులో ఏదో ఉద్యోగంచేసి రిటైరయినట్టూ, కొద్దిరోజులలో ఇక్కడికి రాబోతున్నట్టూనూ. అనుకున్నట్లుగానే ఆ ఇంట్లో ఒక వాటా ఖాళీకావడం, దానిని ఆ ఇల్లుగలవారాక్రమించడం వారంరోజుల్లో జరిగిపోయింది.

ఆ ఇల్లుగలవారింట్లో నాతో ఆడుకోవడానికి ఇద్దరు పాపలు దొరికారు. నా సంతోషానికి మేర లేదు. వాళ్లపేర్లు సుబ్బులక్ష్మి, సత్యవాణి. కానీ, పిలవడం మాత్రం సుబ్బులూ, వాణీ అనే పిలుస్తూవుంటారు. ఒక్కొక్కప్పుడు సుబ్బులు సుబ్బిగాకూడా మారిపోయేది.

వాళ్ళిద్దరూకూడా మేము చదువుకుంటూ ఉన్న బడిలోనే చేరారు. రోజూ నలుగురం కలిసే వెళ్ళి, కలిసే తిరిగి వచ్చేవాళ్ళం. సుబ్బులూ, నేనూ ఒక జట్టు. వాళ్ళచెల్లి వాణీ, మా చెల్లి రమా ఒక జట్టు. సుబ్బులు చామనచాయగా, మంచి ఆకర్షణీయంగా ఉండేది. ఎప్పుడూ చిలిపిచేష్టలు చేస్తూ చీమ మిరపకాయలా ఉండేది.

సాయంకాలంవేళ అత్తయ్య పాటలు నేర్పేది. అత్తయ్య కంఠం ఎంచక్కా కోకిల గొంతులాగానే ఉండేది. వెన్నెల రాత్రుల్లో మామయ్య కమ్మని కథలు చెబుతూ ఉంటే డాబామీద మాకు తెలియకుండానే నిద్రపోయేవాళ్ళం.

సుబ్బులును చూచినప్పుడెల్లా మామయ్యకు ఏడిపించాలని బుద్ధి పుట్టేది.

''అయితే, సుబ్బీ, నువ్వు చదువుకుంటావా? పెళ్ళి చేసుకుంటావా?'' అని అడిగేవారు.

''ఛీ పెళ్లేమిటి అసహ్యంగా. నేను డాక్టరు చదువు చదువుతాను'' అనేది.

''ఏం? ఎందుకొద్దూ పెళ్ళి?'' అనేవారు మామయ్య.

''పెళ్ళి చేసుకుంటే మొగవాళ్ళ ఎంగిలి తినాలి. వాళ్ళు చెప్పినట్టే చెయ్యాలి. నాకొద్దు బాబూ!'' అనేది.

''అలాగా! నువ్వు డాక్టరువయితే ఫరవాలేదు. నీ దగ్గర మందులు కలుపుకుంటూ కంపౌండరుగా ఉంటాను. పెళ్ళి చేసుకోదలచుకున్నావో, నన్నే చేసుకోవాలి'' అనేవారు మామయ్య.

''ఛీ, నిమ్మల్నెవరు చేసుకుంటారు? ముక్కుపొడుం కంపూ, మీరూనూ?'' అనేది. దాని

మాటలకు అక్కడున్న వాళ్ళంతా పొట్టచెక్కలయ్యేలా నవ్వేవారు.

రోజూ మాకొక్కొక్కటింకూడా తీరిక దొరికేది కాదు. ఉదయం, మధ్యాహ్నం బడికి వెళ్ళడం, ఆమధ్య సమయంలో చింతపిక్కలూ, గవ్వ కాయలూ, వైకుంఠపాళీ— వీటితో సరిపోయేది. సాయంకాలంవేళ తాడాట, బెత్తాట. ప్రతి ఆటలోనూ సుబ్బులుదే పై చేయి. ఎప్పుడేనా నేను గెల్చినా, ఏదో చెప్పి బుకాయించేది. దానితో నాకు ఏడుపొచ్చి ఆటకలిపేసి ఇంటికి వచ్చేసేదాన్ని.

అట్లతద్ది వచ్చిందంటే, మా సంతోషానికి హద్దూ పద్దూ ఉండేది కాదు. వారంరోజులు ముందుగానే ప్రోగ్రాం తయారుచేసేది. ఏ విషయంలోనైనా దాని ఇష్టమే. అది చెప్పడం, మేము చెయ్యడం. అలా చెయ్యకపోతే జట్టు ఉండనని బెదిరించేది.

తెల్లవారు జామున నాలుగు గంటలకు లేచి 'అట్ల తద్దోయ్, ఆరట్లోయ్, ముద్దపప్పోయ్, మూడట్లోయ్' అని అరుచుకుంటూ పిల్లలందరిని ప్రోగు చేసుకుంటూ ఆ లేవెన్నెలలో తొలిరోజు పెట్టుకున్న గోరింటాకు చూసుకుంటూ, దాగుడు మూతలు ఆడుకునేవాళ్ళం. అందరం కలిసి ఉట్టిక్రింద ముద్దలు తిని తలంట్లు పోసుకునే వాళ్ళం. పగలల్లా ఉయ్యాలలూగుతూ, తాంబూలాలు సేవిస్తూ, రాత్రిదాకా గడిపేవాళ్ళం. అబ్బ! ఆ తరువాత చంద్రుడు ఎప్పటికీ కనిపించడు. అలా కునికిపాట్లు పడుతూ కూర్చునేవాళ్ళం. ఆఖరికి ఎలాగైతేనేమి మురిపించి, మురిపించి, రాత్రి ఏ తొమ్మిదింటికో దర్శన మిచ్చేవాడు జాబిల్లి.

ఇక శివరాత్రి వచ్చిందంటే, మరీ హడావిడి. పదిరోజులు ముందునుండే చింతపిక్కలు ప్రోగు చెయ్యడం మొదలు పెట్టేవాళ్ళం. ఎవరి దగ్గర ఎక్కువ ఏనుగులు ఉంటే, వాళ్ళకంత గొప్ప. నాలుగు పిక్కలు ఒక పుంజీ. రెండు పుంజీలు ఒక గవ్వటం. అయిదు గవ్వటాలు ఒక గుర్రం. పది గుర్రాలు ఒక ఏనుగు. సుబ్బులు పాత పేకముక్కలుకూడా ప్రోగుచేసేది. ఈ ఆటలు ఆడీఆడీ, పన్నెండు గంటలకే విసుగెత్తేది. ఒక్కొక్కరికీ ఆవలింతలు వచ్చి, నిద్ర ముంచుకు వచ్చేది. ఇక నిద్ర రాకుండా ఉండాలంటే ఏం చెయ్యడం? మా ఇంటికి మూడు వీధుల అవతలనే ఒక సినిమాహాలు ఉండేది. నాదగ్గర సాధారణంగా డబ్బులు ఉండేవి. ఆ ఊసు ఎత్తగానే సుబ్బులుకు ఎక్కడలేని కొరివిదయ్యాలూ, బందిపోటు దొంగలూ గుర్తువచ్చేవారు. దానికి తెలిసినంత మటుకు వీటిని గురించి చెప్పి మమ్మల్ని హడలగొట్టేది. దానితో 'అమ్మ బాబోయ్! అర్ధరాత్రి వేళ మూడు వీధుల అవతలనున్న సినిమాకి ఎలా వెళ్ళడం?' అనిపించేది. అప్పుడు ఆపద్బాంధవుడిలా మామయ్య గుర్తుకు వచ్చేవారు. సుబ్బులు వెళ్ళి నెమ్మదిగా మామయ్యను లేపుకువచ్చేది.

ఆయన తన నిద్ర చెడిపోయినందుకు కొంత కోపగించినా, మళ్ళీ సర్దుకు పోయేవారు. సినీమాకో, బొమ్మలాటకో, హరికథకో మాకు సాయంగా వచ్చి, మా జాగారం కొనసాగించేవారు. అంతటితో సరిపోయిందా? ఆ మర్నాడు రాత్రి పదింటిలోపల నిద్రపోయినట్లయితే జాగారం చేసిన ఫలితం లభించదట. దొంగచాటుగా కునికిపాట్లు పడుతూ, ఎవరేనా చూస్తున్నారేమోనని మధ్యమధ్య త్రుళ్ళిపడుతూ ఎలాగో కానిచ్చే వాళ్ళం.

ఇలా ఆడుతూ పాడుతూ ఉండగానే ఎనిమిది సంవత్సరాలు దొర్లిపోయాయి. ఇద్దరం యుక్తవయస్కులమయ్యాము. స్కూల్ఫైనల్ పరీక్షకు వెళ్ళాము. ఇప్పుడు శివరాత్రి వస్తే, ఇదివరకులాకాకుండా, కార్యక్రమాలన్నీ మారిపోయాయి. మాకంటే చిన్నపిల్లలు ఆ వీధిలో ఉన్నవాళ్ళను చేరదీసి, వాళ్ళచేత చిన్నచిన్న నాటకాలు, నృత్యాలు వేయించేవాళ్ళం. దానిలోకూడా మా ఇద్దరికీ పోటీలే. ఎవరికి వాళ్ళం స్వయంగా ఊహించుకొని, వేరువేరుగా రిహార్సల్సు వేసుకుని ఆనాటిరాత్రి, పెద్దల సమక్షంలో వేయించాలి. అందరం పందాలు వేసుకుని ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నవాళ్ళకు చిన్న చిన్న బహుమతులుకూడా యిచ్చేవాళ్ళం.

కానీ, అందులోకూడా నేనే ఓటమి అంగీకరించవలసి వచ్చేది. పాదరసంవంటి దానిబుద్ధిలో పదోవంతుకూడా నాకు లేకపోయేది. సావిత్రి, లేకపోతే భక్త మార్కండేయ మొదలైన క్లిష్టతరమైనవి ఎన్నుకుని వాటితో కుస్తీ పట్టిపట్టి కృతకృత్యురాలనుకాలేక సతమతమయ్యేదాన్ని. సుబ్బులు మాత్రం 'బూర్లమూకుడు' వంటి అతిసామాన్యమైన కామిక్ డ్రామాలు, డాన్సులు ఎన్నుకుని ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించి, నెగ్గేది.

వయస్సుతోబాటు ఊహలుకూడా పెరుగుతాయి కదా? సాయంకాలంవేళ డాబా మీదికి పోయి, చల్లని వెన్నెలలో ఒకరి మనసులు ఇంకొకరికి విప్పి చెప్పుకునే వాళ్ళం.

"అయితే, సుబ్బీ, పరీక్షలై పోయేయికదా, తరువాత ఏం చేస్తావు? ఇంకా చదువుతావా?" అని అడిగాను.

"ముందు పాసవనీ. ఎప్పటిమాటో ఇప్పుడెందుకు?"

"నువ్వు పాసవకపోతే, ఇంకెవ్వరూ నెగ్గలేరు మన క్లాసు మొత్తంమీద."

"అలా అని నువ్వనగానే సరా? ఆ నిర్ణయం మన చేతుల్లో లేదుగా? సరే. నువ్వేమిటి చేస్తావు ఆ తరువాత?"

"నా ప్రశ్నకి నీ జవాబే, నీ ప్రశ్నకి నాజవాబే."

"నువ్వు పాసయినా అవకపోయినా, ఫరవాలేదు లేద్దూ. నీకు బోలెడు కట్నం ఇచ్చి, మీవాళ్ళు పెళ్ళి చేసేస్తారు."

"అంతేగా నేను పాసవకపోయినా ఫరవాలేదంటావు. అవునా? మరి, నీకుమాత్రం మీ వాళ్ళు పెళ్ళి చేయరా ఏమిటి?"

"ఊహూ! చెయ్యలేరు. ఒకవేళ గతిలేక మతిలేక అన్నట్లుగా ఏదేనా స్థిరపడినా కూడా నే చేసుకోను. హాయిగా, ఒకరిమీద ఆధారపడకుండా నాకాళ్ళమీద నేను నిలబడాలి."

"అమ్మో, పెద్ద ఆలోచనే! అంటే పి. యు. సి. చదువుతావన్నమాట. అందుకు మీనాన్న ఒప్పుకున్నారా?"

"ఆ! ఆయన ఇష్టమేమిటి? నేను తలుచుకోవాలే గానీ, జరగక పోవడమంటూ ఉండదు. పాప (నన్ను అందరూ పాప అని పిల్చేవాళ్ళు), నాకు డాక్టరు కావాలని ఉంది. అందుకుగాను జీవితంలో ఎన్ని కష్టాలనైనా ఎదుర్కోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాతోడుగా నువ్వుకూడా ఉంటే, నాకింకా ఎంతో ఉత్సాహంగా ఉంటుంది, పాపా."

"నాకుమాత్రం చదువుకోవాలని ఉండదా, సుబ్బులూ? అయితే, నీకు నీతల్లిదండ్రుల దగ్గర ఉన్న చనువు నాకు మావాళ్ళ దగ్గరలేదు. వాళ్ళ



'చల్లని ఎన్నెట్లో'
చిత్రం—ఎ. శివపాదం (బెంగళూరు-11)

మాటకు ఎదురుచెప్పే సాహసం నాకులేదు. అందుచేత నేను కోరికలని పెరగనివ్వను. ఆదిలోనే త్రుంచేస్తాను."

"ఈ డబ్బా అంతా యెందుకోయ్ నాదగ్గర? అసలు నీకు పెళ్ళిచేసుకోవాలనే వాంఛ తీవ్రంగా ఉంది. అందుకనే అటువేపు మొగ్గుతున్నావ్. అంతేగాని, ఈ డొంకతిరుగుడు సమాధానాలెందుకు చెప్పు? అయినా ఇంకెన్నాళ్ళులే? ఏదో సంబంధం నిశ్చయమయినట్టుగా మీఅమ్మ మామ్మగారితో చెప్పుతున్నప్పుడు నేవిన్లేదనుకున్నావా?"

"పోవే, నీకెప్పుడూ అదే ధ్యాసం!"

మా వాదప్రతివాదాలు కొన్నాళ్ళిలా సాగాయి. ఇంతలో మేమిద్దరం పాసయినట్టుగా రిజల్ట్సు రావడం, నాపెళ్ళి రెండు నెలల్లో చేయడానికి మావాళ్ళు నిశ్చయించడం — అన్నీ ఒక్కసారే జరిగిపోయాయి. మాకు కబుర్లలో పడితే

# ఇవి చేసి సుఖపడండి

ఈ క్రిందివి చౌకగా, సులువుగా చేసే పద్ధతులు చేతిపనులు పుస్తకంలో ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| అత్తర్లు | తిలకాలు | పంటిపోటుకి | బలహీనతకు |
| సెంట్లు | కాటుకలు | రక్తాన్నపేషి | అతిమూత్రం |
| పోమేడ్లు | సబ్బులు | దంత పేస్టులు | అజీర్ణానికి |
| హెయిరాయిల్సు | వార్నిషులు | మూలశంఖకు | పిషాలపిరుగుకు |
| అగరొత్తులు | పౌడరు స్నోలు | గుండెజబ్బుకు | వాతపైత్యాలకు |
| సిరాలు | మొటిమలకు | శరీరనొప్పులు | ఇకా చాలా రకాలు |

చేతిపనులు ధర రూ. 3-50. పోస్టు ఖర్చులుఉచితం. దేశసేవ ప్రచురణలు ఏలూరు.
ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టులో మీకో పుస్తకం పంపబడును.



## ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక

# క్రోధి ఉగాది నవలల పోటీ

మొదటి బహుమతి రు 2,000 లు
రెండవ బహుమతి రు 1,000 లు
మూడవ బహుమతి రు 500 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు :

1. రచన 250 పేవుతావు కాగితాలకు మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
5. బహుమతి పొందని నవలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభసచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. రచన పంపేటప్పుడు కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని రచనలలో ప్రచురణార్హం కానివాటిని తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలా బిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన నవలల ప్రచురణ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రారంభం అవుతుంది

ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | **1964 ఫిబ్రవరి 29**


# తీరని కోరిక

గంట ఒక క్షణంలా గడిచిపోయేది.

సుబ్బీ వాళ్ళ డాబాకు ప్రక్కగా ఒకమేడ ఉండేది. ఆ వీధిలో అన్నీ పెంకుటిళ్ళూ, తప్పితే డాబా యిళ్ళూ, అదొక్కటే మేడ కావడం మూలాన, దాన్ని అందరూ 'పెద్దమేడ' అనే పిలుస్తారు. ఆ మేడలో పైభాగాన ఇల్లుగలవారుండేవారు. క్రింది భాగాన్ని రెండు భాగాలుగా విభజించారు. ఒక భాగంలో అరడజనుమంది పిల్లలతో ఒక భార్య, భర్త కాపురముండేవారు. ఇంకో భాగంలో నలుగురు సహయువకులు తప్ప ఇంకెవ్వరూ ఉండేవారు కారు.

[illegible]లో యిద్దరు మాత్రం సాయంత్రం ఆరోగంటకల్లా తమ పనులు ముగించుకుని, నీటుగా ముస్తాబై, కిటికీల్లోనుంచి, వరండాల్లోనుంచి, డాబా మీద కబుర్లు చెప్పుకుంటూన్న మావైపు చూస్తూ ఈలపాటలు పాడేవారు.

వాళ్ళలా చూస్తూ ఉంటే నాకెంతో సిగ్గు వేసేది. "సుబ్బులూ, కూర్చుందాం రావే. ఆ వెధవలు చూడు, మనవేపు ఎలా చూస్తున్నారో?" అనేదాన్ని.

"వాళ్ళు చూసుకుంటే మనకేమే? మనం చూడకుండా ఉంటే సరి, వాళ్ళవైపు. మనం అలా మెత్తబడుతూన్న కొద్దీ, వాళ్ళకి మనల్ని ఏడిపించాలనే ఉంటుంది" అంటూ ఉండేదికానీ, అక్కడినుంచి తను తప్పుకునేది కాదు, నన్ను తప్పుకోనిచ్చేది కాదు.

క్రిందనుంచి పెద్దవాళ్ళెవరైనా కనిపిస్తే మాత్రం, గబుక్కున వెనక్కు జరిగేదాన్ని నేను. ఉప్పురిస్తే ప్రేగులు లెక్కపెట్టే బాపతు మా నాన్న. పదిరోజులు చూసి మమ్మల్నిద్దరినీ, ప్రొద్దుపోయిన తర్వాత డాబా ఎక్కవద్దని ఆంక్ష వేశారు.

నలుగురి మధ్య కూర్చుని మేము స్వతంత్రంగా ఉండలేక పోయేవాళ్ళం. అందులోనూ నేను కొంచెమేనా ఫరవాలేదుగాని, సుబ్బులుకు మాత్రం నలుగురి మధ్య కూర్చోవడం అంటే ఏదో శిక్ష విధించినట్టే ఉండేది. ఈవిధంగా మా ఏకాంతానికి కొంత ఆటంకం కలిగినప్పటికీ మధ్యాహ్నంవేళ అందరూ నిద్రపోతున్న సమయంలో పెరట్లో కొబ్బరిచెట్లక్రింద కూడి గుసగుసలాడుకునే వాళ్ళం.

ఓనాడు సుబ్బులు రెండు జడలు వేసుకుని వచ్చింది. దాన్ని చూడగానే 'ఏమిటే, సుబ్బీ, రెండు జడలు వేసుకున్నావ్? కాలేజీ స్టయిల్స్ అన్నీ ఇప్పట్నుంచే నేర్చుకుంటున్నావా ఏమిటి?" అన్నాను.

అది మూతి ముప్పయి తిప్పులుతిప్పుతూ "ఇంతోటి కాలేజీలో చదివితేనే వేసుకోవాలా ఏమిటే? అయినా మానాన్న దగ్గర డబ్బులేదట.

కావాలంటే, కైపు నేర్చుకోమంటున్నారు" అంది.

నేను నవ్వాపుకుంటూ "అయితేనండీ, అమ్మ గారి దాబు! నేచెప్పలేదూ? డాక్టరవుతుందిట, డాక్టరు! దేనికైనా హద్దు అంటూ ఉండాలి. అంతస్తుని బట్టి ఆలోచించుకోవాలి. ఎంత పెద్దదానివవుతున్నా, నీకా ఇంగితజ్ఞానమే లేక పోతోంది. ఎందుకొచ్చిన అవస్థ చెప్పు, ఇదంతా? హాయిగా మానాన్న చూపించిన వాడ్ని చేసుకుని సుఖపడు."

నా హితబోధ దాని చెవికి ఎక్కలేదు. తోక త్రొక్కిన త్రాచులా కస్సుమంటూ లేచింది.

"ఏమన్నావ్? పెళ్ళా? దానికి ఈ జన్మలో నేను నోచుకోలేదు. నీకేం, మానాన్నబోల్డు కట్నం ఇచ్చి, ఓ పెద్ద ఇంజనీరుని తీసుకు రాబోతున్నాడు. పెద్ద బంగళాలో, నౌకర్లని అజ్ఞాపిస్తూ, మీ ఆయనతో కులుకుతూ కూర్చునే నువ్వు పెండ్లి చేసుకోమని కాకపోతే, ఏమని సలహా ఇస్తావులే! కానీ, ఒక్క విషయం మాత్రం గుర్తు ఉంచుకో. పెళ్ళి అనేది అందరికీ అనుకున్నట్లుగా అందుబాటులో ఉండడం అసంభవం. నాకు వచ్చే సంబంధాలు ఎటువంటివి? కొన్ని రెండో పెళ్ళివి. మరికొన్ని తనపొట్టైనా సమంగా పోషించుకోలేని ఏవలై రూపాయల గుమాస్తాలవి. పాపా, నువ్వు ఏది చెప్పినా వింటామగాని, చూస్తూ చూస్తూ ఆ నరక కూపంలో మాత్రం దిగలేను."

పదిరోజులు పోయిన తర్వాతనుండి సుబ్బులు రోజూ కైపు నేర్చుకోవడానికని వెళ్ళేది. అప్పుడప్పుడుదాని మాటల్లో ఎదురింటి యువకుల ప్రస్తావన వచ్చేది.

"పాపా, వాడులేడూ, ఆ నల్లగా పొట్టిగా ఉన్నాడు, వాడేం, కాలేజీలో డిమాన్‌స్ట్రేటరుగా పనిచేస్తున్నాడట. ఇంకోడు లేడూ, ఎర్రగా ఉంగరాల జుట్టువాడూ, అతను కూడా అదే కాలేజీలో ఇంగ్లీషు లెక్చరరుట. వాడికేం, మాగాయి అంటే బలే ఇష్టంలే. ఇటుపైన మనం వాడిని 'మాగాయిగాడు' అని సంబోధించుకోవచ్చు."

నేను వచ్చే నవ్వును ఆపుకుంటూ "నీకు వాళ్ళ సంగతి ఎలా తెలిసింది, సుబ్బీ? ఎవరు చెప్పేరు?" అని కుతూహలంగా అడిగాను.

"ఓసోసి ఏమనుకుందనుకున్నావ్? ఎవరో ఏందుకి పిల్చారట. హోటలు భోజనంతో విసుగెత్తి ఉన్నాడేమో, దానితో వద్దనిపించేదాకా, ఆడు పెక్కా తినవచ్చేడు. మర్నాటికి అవి అరక్క వాంతులు, విరేచనాలు పట్టుకున్నాయి. డాక్టరుకి చూపించుకుంటే, ఏదో మందు ఇచ్చి, మూడు లంఖణాలు చెయ్యమన్నాడట. నాలుగోరోజున పాపం పనిమనిషిచేత జావ చేయించుకుని త్రాగుతూ ఉన్న సంగతి మానాన్నకి ఎలాగో తెలిసి, జాలిపడి మాచెల్లిచేత పంపకోవడానికని కొంచెం మాగాయి పంపించారు. దానితో రుచి మరిగేడనుకో. మాచెల్లి కనిపించినప్పుడల్లా పిలిచి, మాగాయి తెమ్మనడం మొదలుపెట్టాడు" అని వివరించింది.

వింటూ ఉంటే వింతగా ఉండేది నాకు.

రెండు నెలలూ ఇట్టే గడిచిపోయాయి. నాపెళ్ళి నాలుగు రోజులు మాత్రమే ఉంది. ఇల్లంతా చుట్టాలతో నిండి ఉంది. నేనప్పుడే పెండ్లి కూతురుగా నిర్ణయించబడడంవల్ల, బయటికి వెళ్ళే అవకాశం ఉండేది కాదు. మా సంభాషణలు పూర్తిగా నిలిచిపోయాయి. నాపెళ్ళి నిరాటంకంగా, నిండుగా పూర్తి కావడం, ఒక నెలరోజుల్లో నన్ను మా శ్రీవారి వద్దకు పంపడానికనినిశ్చయించడంకూడాజరిగిపోయాయి.

ఆరోజు రానేవచ్చింది. మా ఇద్దరి దుఃఖానికి అంతులేదు.

"పాపా, ఒక్కటి చెప్పు. నాకు జీవితంలో రెండే కోరికలు ఉండేవి. మొదటిది: మనం ఎప్పటికీ కలిసే ఉండాలని. రెండవది: నేను ఎప్పటికైనా డాక్టరు సుబ్బలక్ష్మిని కావాలని. అందులో మొదటిది ముక్కలైంది. రెండవదైనా తీరుతుందంటావా?" అంటూ నా చేతులు తన చేతుల్లోకి తీసుకుని వలవలా ఏడుస్తున్నది సుబ్బులు. దానితోపాటు ఏడవడం తప్పిస్తే, ఓదార్చేమార్గం కొంతసేపటివరకూ నాకు తోచలేదు. ఆఖరున ఎలాగో గొంతు పెగుల్చుకున్నాను.

"చూడు, సుబ్బులూ. మనం కేవలం మానవ మాత్రులం. మన చేతుల్లో ఏమీలేదు. అనుకున్నది సాధిస్తే కొండెక్కినంత సంతోషం, లేకపోతే ఆ కొండమీదనుండి క్రిందికి త్రోసినంత దుఃఖం. ఈ సుఖదుఃఖాలు రెంటికీ అతీతంగా ఎవరు ఉంటారో వారేకదా గొప్పవారని చెప్పబడింది. ఎప్పటికీ నీకు నేను చెప్పేది ఒక్కటే. నీశక్తికొలదీ ప్రయత్నించి భగవంతునిపై భారం ఉంచు. దుర్భర దుఃఖానికి చేటు అని పెద్దలు చెప్పిన సామ్యంమాత్రం గుర్తుంచుకో. అంతకంటే, ఇంకేమి చెప్పగలను?"

"దూరంగా వెళ్ళిపోతున్నావు. నన్ను మరిచిపోకుమా!" అంది ఆఖరి మాటగా సుబ్బులు.

పసుపు కుంకుమ దగ్గర్నుంచి అప్పడాలు వడియాల దాకా బోలెడు మూటలు కట్టారు. రైలు కదిలేదాకా ఒకటే అప్పగింతలు. రైల్లో పడ్డ తర్వాత నేను ఈ బాహ్య ప్రపంచాన్నే మరిచిపోయాను. ఎందువల్ల నంటారేమో? చాలా మంది రైలు ప్రయాణం అంటే అంతకంటే నరకం వేరేమీ ఉండబోదని భావిస్తారు. నాకు మాత్రం రైలంటే చిన్నప్పటినుంచి కూడా చాలా ఇష్టం. అసలు నేను పదేళ్ళు వచ్చేదాకా రైలే ఎక్కలేదు. దూరంగా రోకలిబండలా సాగిపోతున్న రైలును చూచి అందులోని ప్రయాణికుల అదృష్టాన్ని పదేపదే తలుచుకొని ఎంతో మురిసిపోయేదాన్ని. మా పెద్దక్క ఎక్కడో దూరాభారాన్న ఉండేది. ఆమె వచ్చినప్పుడల్లా నాకు కావలసినంత సందడి. అక్కయ్య పిల్లలను కూర్చోపెట్టుకుని అన్నీ అడిగేదాన్ని.

"అయితే, మంజూ, మీరీఊరు రావడానికి ఎప్పుడు రైలెక్కారే?" అనే దాన్ని.

"మొన్న సాయంత్రం."

"మొన్ననే, అంటే ఆరాత్రి, నిన్నరాత్రి కూడా రైల్లో ఉన్నారా? మరి మీకన్నం ఎక్కడిదే? రాత్రి రైల్లో ఎలా పడుకుంటారు? భయం వెయ్యదూ?"

ఇంతలో మా అక్క కొడుకు బాబ్జీ అందుకునే వాడు. "పిన్నీ, రైల్లో పడుకుంటేనేం, ఎంచక్కా ఉయ్యాలలా ఉంటుంది, తెలుసా? మరి అమ్మేమో పూరీలూ, కూరా అన్నీచేసి క్యారేజీలో పెట్టి తెచ్చిందికదూ? అన్ని స్టేషన్లలోనూ తినడానికి బోల్డు అమ్ముకువస్తాయి— జంతికలూ, బిస్కత్తులూ, పళ్ళూ, ఆటవస్తువులూ, ఓహో అన్నీను. కొన్ని కొన్ని చోట్ల అయితే అన్నం కూడా అమ్ముతారు."



నర్తకి


చిత్రం—ఎం. వేణు (నిజామాబాద్)

నాకేమిటో వింతగా ఉండేది. కానీ, అక్కయ్య మాత్రం, రైల్లో వచ్చిన తరువాత ఎప్పుడూ చికాకుగానే కనిపించేది. రాగానే స్నానంచేసి, గబగబా ఇంత అన్నం తినేసి, హమ్మయ్య అనుకుంటూ నడ్డివాలుస్తూ, ఇంకకబుర్లు చెప్పడం మొదలుపెట్టేది.


"అబ్బ, ఏం ప్రయాణం బాబూ! పిల్లలకు ఎలాగో పడుకోవడానికి జాగా దొరికిందిగానీ, నాకు కూర్చోవడానికే బ్రహ్మాండమైంది" అంటూ వాపోయేది.

పదిరోజులు గిర్రున తిరిగిపోగానే అక్కయ్య తిరిగి ప్రయాణన్నాహాలు చేసేది. ఏమైనా సరే, ఈసారి అక్కయ్యతో తప్పకుండా ఊరు వెళ్ళాలని నిశ్చయించుకునేదాన్ని. నా సరదాచూచి పాపం అక్కయ్యకూడా తీసుకు వెళ్ళడానికి సిద్ధ

అనన్య సామాన్య ప్రచారంగల
తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

జర్మెక్స్
చర్మ వ్యాధులకు


ఎగ్జిమా, పేసుగు, దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు నివారించగలదు.
విటిల్స్ ఓరియంటల్ కెమికల్ & ఫార్మసూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

ORIGINAL
RACEK
REGD.

లాంతరులు
350 కాండిల్సు పవరు
ఈ రంగంలో
దీనికి
ఒక దానికి
IS:1384 ISI
సైజు 2
స్టాండర్డ్ మార్కు
డిస్ట్రిబ్యూటర్లు :
ఎఫ్. రాసెక్ & కంపెనీ ప్రైవేట్ లి.
బొంబాయి-2 · పో.బా. 2006
కలకత్తా-1 · పో.బా. 2121
మద్రాసు-1 · పో.బా. 1248

# తీరని కోరిక

పడేది కానీ, ఎప్పటికప్పుడే ఏవో కుంటి సాకులు చెప్పి, నా ప్రయాణాలు ఆపుచేసేవారు మానాన్న.

ఏదో నన్ను తృప్తిపరచడానికి మాత్రం తాను కోర్టు పనిమీద విశాఖపట్నం వెళ్ళుతున్నప్పుడు రైల్లో తనతో కూడా నన్ను తీసుకువెళ్ళారు నాన్న. విశాఖ మాకు దగ్గర్లోనే ఉండడంమూలాన రైల్లో రెండు మూడు గంటలకంటే ఎక్కువ గడపడానికి వీలులేకపోయేది. అందులోనూ రాత్రి రైల్లో ప్రయాణం చేద్దామనే కోరిక ఈనాటి వరకూ అసలే తీరలేదు.

నా ముచ్చటచూచి మా అమ్మమ్మ అనేది—"దీన్ని ఎవడో దేశాలు తిరిగేవాడికిచ్చి పెళ్ళిచేస్తే సరి. సరదా తీరిపోతుంది" అని.

ఆమె ఆమాటలు ఏముహూర్తాన అన్నదో కానీ, అవి అక్షరాలా దీవెనలయి కూర్చున్నాయి. లేకపోతే, ఎక్కడ ఆంధ్రదేశం? ఎక్కడ కేరళ దేశం? మా ఊరునుంచి ఈ ఊరు రావాలంటే మూడు రోజులు ప్రయాణం చెయ్యాలి. ఆ మూడు రోజులూ మూడు గంటలులాగే గడిచిపోయేవి. ఇప్పుడయితే అలవాటు అయిపోయి, విసుగుకూడా పుడుతున్నది అనుకోండి!

ఆ ఊళ్ళో పెద్ద బంగళాలలో మాదొకటి. అంత పెద్ద బంగళాలో మేమిద్దరమూ కాక ఒక వంటవాడూ, ఒక నౌకరూ, ఒక పనిమనిషీ తప్పిస్తే వేరెవ్వరూ ఉండేవారు కారు. వాళ్ళు కూడా తమ పనులు ముగించుకోగానే ఇళ్ళకు వెళ్ళిపోయేవారు అక్కడ భాషకూడా నాకు బొత్తిగా బోధపడేదికాదు ఒక్కర్తెనూ కూర్చుంటే ఏమీ తోచక రోజూ టపాకోసం ఎదురుచూస్తూ కూర్చునేదాన్ని. వారానికి మూడే ఉత్తరాలు వచ్చేవి. ఒకటి నాన్నవద్దనుంచి, ఒకటి సుబ్బులు దగ్గరినుండి, ఒకటి అత్తవారి ఊరినుంచి. విసుగెత్తి వంటవాడిని మాన్పించి, స్వయంగా చేసుకోవడం మొదలుపెట్టాను. ఇంటిముందర ఉన్న పూలతోటలోనే చాలాకాలం గడిపేదాన్ని. నా అవస్థ మా శ్రీవారు గ్రహించారులా ఉంది. నేను చెప్పకుండానే, తెలుగులో ఉన్న దిన, వార, పక్ష, మాస పత్రికలన్నిటికీ చందాలుకట్టి తెప్పించేవారు.

ఆరు నెలలు గడిచిపోయాయి. నాకు భాష కొద్దిగా రావడం వలన ఏవో క్లబ్బులు, సినీమాలు, పిక్నిక్‌లు, అప్పుడప్పుడు పత్రికలకు చిన్న చిన్న వ్యాసాలూ, కథలూ వ్రాస్తూ ఉండడం మొదలైన కాలక్షేపంలోనూ, అతిథులను ఆహ్వా నిస్తూ ఉండడం మూలంగానూ రోజులు యాంత్రికంగా దొర్లిపోయేవి. అమ్మా నాన్నల గురించి గాని, సుబ్బులు గురించిగాని, ఎక్కువగా ఆలోచించడానికి అవకాశం ఉండేది కాదు.

సుబ్బులుకూడా తరుచుగా ఉత్తరాలు వ్రాయడం మానేసింది. ఏ రెండు మూడు నెలలకో ఒకసారి కార్డులో కొంచెం వ్రాసి పడేసేది. అమ

కోకుండా ఒకనాడు సుబ్బులు దగ్గరినుంచి ఉత్తరం వచ్చింది. అది సైన్సు షర్ఫు హిందూ హైస్కూల్లో, సాయంకాలం లోయర్ ఫారమ్స్ చదువుకుంటున్న పిల్లలకు ట్యూషన్లు చెప్తూ కుంటున్నట్టూ అందులోని సారాంశం.

ఆ ఉత్తరం అందిన ఆరు నెలలనాడు ఈనాటికి తిరిగి మా ఊరు వెళ్ళుతున్నాం పండగకని. సుబ్బులు ఎలా ఉందో, నేను వేసిన ముద్దగన్నేరు చెట్టు పూత పట్టిందో లేదో! ప్రక్క ఇంట్లో కామాక్షికి పెళ్ళయిందో లేదో! పెద్దమేడలోని యువకులు ఉన్నారో లేరో! ఏమిటో వీళ్ళు ఉత్తరాల్లో ఒకటి వ్రాస్తే ఇంకోటి వ్రాయరు. ఈ రైలు నాలుగ్గంటలు లేటు కూడాను. లేకపోతే ఈపాటికి ఇంట్లో ఉండవలసింది—ఈవిధంగా ఆలోచిస్తూ కుంటూ ఉండగానే, మగతగా చిన్న కునుకు పట్టింది.

"లేలే, ఇంకా పడుకున్నావేమిటి? స్టేషను వచ్చేసింది. బెడ్డింగు కట్టాలి" అంటూ మావారు నన్ను లేపేసరికి త్రుళ్ళిపడి మేల్కొన్నాను. అప్పుడు ఉదయం ఏడున్నరయింది. అన్నయ్య స్టేషనుకు వచ్చాడు. నా ప్రశ్నల పరంపరకు వాడు తట్టుకోలేకపోయాడు.

"ఇన్నాళ్ళు ఓపిక పట్టినదానివి ఒక్క పది నిమిషాలు ఉండలేవుటే? నీ ప్రశ్నలకు జవాబు చెప్పలేక నేను వణికి పోతున్నాను. కాస్త బండి ఇల్లు చేరుకునేదాకా నోరు మూసుకుందూ!" అంటూ విసుక్కున్నాడు.

అసలే వాడుమితభాషి. మా ఇద్దరి ధోరణి చూస్తే వాళ్ళ బావగారికి నవ్వులాటగా ఉంది.

ఇంటికి వెళ్ళేక స్నానం, భోజనం కానిచ్చి ఒకగంట విశ్రాంతి తీసుకుని సుబ్బులు దగ్గరకు బయలుదేరాను. సుబ్బులు ముఖమునటికంటే బాగా నిరసించింది. అయిన చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్టు ద్రానిలో ఉన్న అందం, ఆకర్షణ మాత్రం మెరుగులు దిద్దుకుంటూనే ఉన్నాయి. లేత గులాబీరంగు చీర, జాకెట్టూ తొడుక్కుంది. రెండు జడలు వేసుకుని ఒకటి ముందుకు వేసుకుంది. ఇంకో జడలో ఒకేఒక్క గులాబీ తురిమింది. ఒకచేతికి ఎర్రగాజులు, ఇంకో చేతికి పచ్చగాజులు. నుదుట నయాపైసా అంత ఎర్రనిబొట్టు. మెడలో ఇమిటేషన్ ముత్యాలనెక్లెస్. నవ్వుతూ ఆహ్వానించింది నన్ను.

"ఏమిటి, సుబ్బీ, విశేషాలు? చాలా మారిపోయి నట్టుగా ఉన్నావు! బాగా చిక్కిపోయావుకూడాను. ఒంట్లో బాగానే ఉందికదా?" అంటూ పలకరించాను.

"ఓ నాకేం? నిక్షేపంలా ఉన్నాను. నువ్వు మాత్రం కొంచెం అడ్డంగా పెరిగావు. అక్కడ విశేషాలేమి వచ్చాయా? లేక శుభవార్త ఏదేనా తీసుకు వచ్చావా?" అంది హుషారుగా.

"అలాటిదేమైనా ఉంటే ముందర నీకు తెలీకుండానా?" అన్నాను.

ఇంతలో వాళ్ళ అమ్మగారు కూడా వచ్చి "ఏం, పాపా, కులాసాయేనా?" అంటూ పలకరించి పది నిమిషాలపాటు అదీ ఇదీ మాట్లాడి లోపలికి వెళ్ళిపోయారు.

"రా నాగదిలో కూర్చుందాం" అంటూ దారితీసింది సుబ్బులు.

ఆ గది మునుపటిలా లేదు. ఇంతకుముందు అది వాళ్ళనాన్న గది. ఇదివరకు అందులో ఒక్క పెద్ద పందిరి మంచం, ఒక టేబులు, ఒక భోషాణం పెట్టె ఉండేవి. కానీ ఇప్పుడా గది స్వరూపమే మారిపోయింది. ఒక చిన్న టేబుల్ పైన ఒకచేతి కుట్టు మిషను ఉంది. దాని చుట్టూ అంతా కత్తిరించిన పీలికలూ, కుట్టవలసిన బట్టల మడతలూ అవీ ఉన్నాయి. ఇంకో మూల చిన్న అల్మారాలో షోరూంలో పేర్చినట్టుగా రకరకాల పూలసంచులూ, ప్లాస్టిక్ వైర్లూ, పూలూ, పూసలూ వగైరా సరంజామా అంతా ఉంది.

లీలగా ఊహించగలిగాను. అయినా, "ఏమిటి, సుబ్బీ, ఏదేనా వ్యాపారం పెట్టావా యేమిటి?" అన్నాను నవ్వుతూ.

"అన్నీ చెబుతానుగానీ, ముందర కూర్చో. నీకెప్పుడూ తొందరే" అంది అక్కడఉన్న ఒక పాత కుర్చీ చూపిస్తూ.

ఇంతలో వాళ్ళమ్మగారు రెండు కప్పుల కాఫీ, ఒక పెద్ద ప్లేటునిండా అరటికాయ బజ్జీలు పెట్టి తీసుకువచ్చి మా ఇద్దరి మధ్యా పెట్టారు.

"ఆవన్నీ ఎందుకండీ, ఇప్పుడు? ఇప్పుడే మా ఇంట్లో అన్నీ తిని వచ్చాను" అన్నాను.

"ఒసేవ్, మాట్లాడకుండా తిను. ఎప్పటికీ నీబుద్ధి ఒక్కలా ఉంది. అయినా ఇంతటితో వదుల్తానా ఏమిటి? మా ఇంట్లో ఓ రోజు నువ్వు భోజనం చెయ్యకుండా రైలు ఎలా ఎక్కుతావో చూస్తానుగా?" కసురుకుంది సుబ్బులు.

కాఫీ టిఫిన్లు సేవించి ఇద్దరం డాబా మీదికి బయలుదేరాము.


"ఇప్పుడు చెప్పవే. ఆ మిషనేమిటి? ఆ పూసలేమిటి? ఎందరికి ప్రైవేట్లు చెప్తున్నావ్? అసలు నీ దినచర్య అంతా పూసగుచ్చినట్టు చెప్పు." నా ఆతుత ఎక్కువైపోయింది.

"ఏముందీ, పొద్దున్నే అయిదున్నరకి లేస్తాను. కాలకృత్యాలు తీర్చుకుని కాఫీ తాగి ప్రైవేట్లకని బయల్దేరతాను. మన వీధిలో ఆ చివర డాబా ఇంట్లో ఆరునెలల క్రిందట ఒక ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరుగారు దిగారు. వాళ్ళకి థర్డ్‌ఫారమ్ చదువుకుంటున్న ఒక అబ్బాయీ, ఫస్టుఫారమ్ చదువుకుంటున్న ఒక అమ్మాయీ ఉన్నారు. అక్కడ పాఠం పూర్తి అయ్యేసరికి యెనిమిది గంటలవుతుంది. అక్కడి నుండి గబగబా పెద్ద బజార్లో కోమటి బంగారయ్య గారింటికి వెళ్తాను. అక్కడ వాళ్ళమ్మాయే కాక చుట్టుపక్కలనున్న మరో ఇద్దరు పిల్లలు కూడా వాళ్ళింటికే వస్తారు. వీళ్ళందరికీ పాఠం చెప్పి తిరిగి ఇంటికి వచ్చేసరికి పదిగంటలవుతుంది."

"బంగారయ్య గారంటే బట్టలషాపు బంగారయ్యేనా? గాంధీనగరంలో అతనికొడుకు లింగరాజు ఒక ఫొటో స్టూడియో పెట్టేడు కదూ?" అన్నాను నాకు తెలిసినంతవరకు. "ఇంతకీ ప్రైవేట్లవల్ల యెంత సంపాదిస్తున్నావేమిటి?" అంతలో మరో ప్రశ్న.

"ఆ! ఏదో నలభై రూపాయలు. ఆ తరువాత చాలామంది నాదగ్గరే బట్టలు కుట్టించుకుంటారు. టెయిలరుకిస్తే మామూలుగా మాలు జాకెట్టుకయితే అర్ధరూపాయి, సిల్కుదాని కయితే ముప్పావలా—రూపాయికి తక్కువ పుచ్చుకోడు. అదే... నా దగ్గరయితే బేడా, పావలా తక్కువే అవుతుంది. ఈ మిషనుకూడా ఎనభై రూపాయలిచ్చి ఈమధ్యనే కొన్నాను. అయితే సెకండ్ హేండ్‌ది అనుకో."

"అయితే ఇన్నిపనులు చేయడానికి నీకు తీరిక ఎక్కడిదే? నీ ఓపికశక్తి నిజంగా మెచ్చుకోవాలి" అన్నాను.



మహమ్మద్ అలీషా పెద్దమసీదు (లక్నో)
చిత్రం—ఎస్. జగదీశన్ (చిత్తూరు)

"తీరికేమిటి, చెప్పు? పదిగంటలకు భోజనం చేస్తాను. ఆ తరువాత ఓ గంటసేపు విశ్రాంతి తీసుకుని మధ్యాహ్నం ఒంటిగంటదాకా బట్టలు కుడతాను. ఆ తరువాత కాఫీ త్రాగి, మరో అరగంట రెస్టు తీసుకుని సాయంకాలం ఆరు గంటలదాకా ఈ పూసల సంచులూ వగైరా కుడతాను. పదిపదేను రోజులకొకసారి తయారైన వాటన్నిటినీ తీసుకొని వెళ్ళి బజార్లో ఇచ్చేస్తాను. ఇక సాయంత్రం ఎక్కడికేనా వెళ్ళవలసి ఉంటే వెళ్ళడం, లేకపోతే ఈ డాబామీద ఆలా నిన్ను తలుచుకుంటూ గడపడం. రాత్రి ఎనిమిది గంటలకు భోజనంచేసి పదిగంటలదాకా మర్నాడు పిల్లలకి చెప్పవలసిన పాఠాలు చదువుకోవడం, ఆ మీదట నిద్రాదేవి ఒడిలో వాలిపోవడం. ఏదో రోజులు ఇలాగ యాంత్రికంగా దొర్లిపోతున్నాయి. ఏమిటో ఇంతసేపూ నా సొంత గోడే కానీ, మీ ఊరు విశేషాలేమీ చెప్పవా ఏమిటి?

# తీరని కోరిక

నువ్వు వెళ్ళిన దగ్గిరనుంచి ఒక్కనాడూ ఇలా మాట్లాడలేదంటే నమ్ము'' అంటూ పెద్ద ఉపన్యాసం ఇచ్చిన దానిలా ముగించింది.

''నువ్వు స్కూల్ ఫైనల్, టైపు, షార్టు హేండూ ఇన్నీ చదువుకున్నావు కదా, అంతగా సంపాదించాలంటే ఏ టైపిస్టు ఉద్యోగానికో, ఏ టీచరు ఉద్యోగానికో, ఏ నర్సు ఉద్యోగానికో ప్రయత్నించక ఈ అనవసరపు శ్రమ అంతా దేనికి, చెప్పు? దీనివల్ల నువ్వు ఎంత చిక్కిపోయావో, ఏనాడేనా గమనించేవా?'' అన్నాను. హేళనగా ఒక్క నవ్వు నవ్వింది.

''స్కూల్ ఫైనల్‌తో ఉద్యోగం, వివాహం అన్నీ కూడా అతి సులభంగా లభ్యమయ్యేవని కాని, ఎన్ని ప్రయత్నాలుచేసినా క్లర్కు ఉద్యోగాలు ఎక్కడా ప్రస్తుతం ఖాళీలులేవుట. ఇక టీచరు ట్రెయినింగు అంటావా? ఈ పలుగురి పిల్లలకు చెప్పేసరికి నా తలప్రాణం తోకకి వస్తోంది. ఇక జీవితాంతం అకోతులమూకతో ఎవరు తంటాలు పడుతారుబాబూ! ఇక నర్సుగా చేద్దామన్న ఆలోచనే నాకు లేదు. ఏదో కొన్నాళ్ళిలా వెళ్ళని'' అంది.

''అదికాదు, సుబ్బీ. నువ్వు నర్సుగా పని చేస్తున్నావనుకో. అప్పైన అన్నీ కథలలోగానే నిన్ను అనూహ్యం ఒక డాక్టరుగారు ప్రేమించి పెళ్ళి చేసేసుకున్నారనుకో. అప్పుడు నీకోరిక ప్రకారం నీవు డాక్టరువి కాలేకపోయినా కనీసం డాక్టరుగారి భార్యవి అనిపించుకుంటావు కదూ?'' అమూల్యమైన సలహా ఇచ్చిన దానిలా గర్వంగా చూశాను.

''హా! నా ఉద్యోగాలూ, నా కోరికలూ అన్నీ నీకంత వేళాకోళంగా ఉన్నాయికదూ?'' కోపంగా చూస్తూ అన్నది.

''లేకపోతే ఏమిటి, చెప్పు? ఇంత కష్టపడుతున్నావు గాని, దీనివల్ల నీ డాక్టరీ పూర్తి అవుతుందనేనా నీభరోసా?''

''అదికాదుగాని ఇంకోటి అవుతుంది.''

''ఏమిటది?''

''నా సంపాదన ప్రస్తుతానికి సుమారు నాలుగు వందలదాకా కూడింది. కాలేజీలో నాలుగు నెలల్లో చేరాలి. అప్పటికి మరో రెండు వందలేనా కూడుతుంది. ఎలాగో మెల్లిగా పి. యు. సి.లో ప్రవేశిస్తే ఆ తరువాత సంగతి చూసుకోవచ్చు.''

నాగుండె ఆగినంత పనైంది. ఏమిటీ సాహసం? దీనికి గుండె నిబ్బరం ఎలా అబ్బింది? ఇంకా దీనికి ఎమ్. బి. బి. ఎస్. చదువుతాననే ధీమాయేనా?

''ఏం, సావి, నా ఆలోచన నీకు నచ్చలేదా? అయినా ఏనాడు ఏకీభవించేవుకనుక నువ్వు నాతో?'' ఆ కంఠంలో నిరుత్సాహం గోచరించింది.

''అదేంకాదుగానీ, ఆ తరువాత ఏం చేద్దామని ఆలోచన?''

''ఏమో! ఇప్పటికిది కానివ్వూ. తరువాత సంగతి తరువాతే చూసుకోవచ్చు.

ఎప్పటికీ మా ధోరణి ఒక్కలా నిలిచిపోయింది. పండగ శలవం వచ్చిన పదిరోజులూ పదిగంటల్లా గడిచిపోయాయి ఈమాటు నాకు ఏడుపు రాలేదుగానీ, సుబ్బులు మాత్రం మొదటిలాగే వలవలా ఏడ్చేసింది.

అందరి వీడ్కోలూ అందుకుని, అక్కడి నుండి మా అత్తవారి ఊరువెళ్ళి అక్కడోక వారం రోజులు గడిపి, తిరిగి మాఊరు వెళ్ళిపోయాం.

తిరిగి రోజులు ఎప్పటిలాగా గిర్రున తిరిగిపోవడం మొదలుపెట్టాయి. మరో ఏడాది కాలంలో సుబ్బులు పి. యు. సి. ఫస్టుక్లాసులో పాసయినట్టుగా ఉత్తరంకూడా వచ్చింది. ఆరోజు నా ఆనందానికి అంతులేదు. నేనే పాసైనంతగా సంతోషించాను.

నెలపుల తరువాత సుబ్బులు మళ్ళీ ఉత్తరం వ్రాసింది. తాను ఎమ్. బి. బి. ఎస్. చదవడానికి విశాఖపట్నం వెళ్తున్నానని, మిగతా వివరాలు ముఖం కలుసుకున్నప్పుడు చెబుతానంటూ ఉంది అందులో. నా ఆత్రుత ఎక్కువైపోయింది. దీనికి చదువు ఎవరు చెప్పించుతున్నారు? అనే ప్రశ్న నాబుర్రలో నిలిచిపోయింది. సుబ్బులు వద్దనుంచి ఆ ప్రశ్నకు సమాధానం వస్తుందనే ఆశ అడియాసే అయ్యింది. అమ్మవద్దనుంచి వచ్చిన జవాబు ఇది: సుబ్బులు ఇదివరకటి కంటే బాగా మారిపోయిందనీ, దానికి స్నేహితులు ఎక్కువయ్యారనీ, ప్రస్తుత పరిస్థితులలో అది ఏకార్యమైనా సాధించగలదనీ, దాని గురించి అంతగా ఆలోచించడం అనవసరమనీ, ఇంకా ఏవేవో వ్రాసింది. కానీ, నాకు కావలసిన సమాధానం మాత్రం అందులో లేదు. మరో ఆరు నెలలవరకూ నాప్రశ్న ప్రశ్నగానే నిలిచిపోయింది.

ఈసారి నేను అమ్మగారి ఊరు వెళ్ళేముందు వీలైతే విశాఖపట్నం నుండి ఒకసారి రమ్మని సుబ్బులుకు వ్రాశాను.

నేను వెళ్ళిన వారం రోజులనాడు వచ్చింది. ఈసారి మేమిద్దరం ముందువలె కలిసిమెలిసి తిరగడం మా ఇంట్లో పెద్దలెవ్వరికీ ఇష్టం లేదు. అయినా పెళ్ళయిన దగ్గిరనుంచి ఇటువంటి విషయాల్లో నేను స్వతంత్రంగానే ఉండగలుగుతున్నాను. అదంతా ఆయన చలవ.

(సశేషం)

ఆశా వాగురాలు

ఫోటో—కె. విద్యాసాగర్ (సేలం)

